ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 19.06.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వచ్చే ఐదేళ్ళలో స్వయం సహాయక బృందాలకు లక్ష కోట్ల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు
2. రాష్ట్రంలో వైద్య విద్యను మెరుగు పర్చేందుకు ప్రభుత్వం టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తుంది.
3. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.
4. తమ డిమాండ్లను నెరవేర్చనందుకు నిరసనగా ఈ నెల 24 నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మె చేపడతామని జూనియర్ డాక్టర్లు తెలిపారు.

క్రాప్ లోన్

పంట రుణ మాఫీకి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేసారు. వచ్చే ఐదేళ్ళలో స్వయం సహాయక బృందాలకు లక్ష కోట్ల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని కూడా తెలిపారు. హైదరాబాద్ లో ఈరోజు ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... ఈ రుణాలను సంపద సృష్టికి ఉపయోగించడం వలన  సంక్షేమ పథకాల అమలుకు దోహదపడతాయని చెప్పారు. కేంద్రం సాధారణ బడ్జెట్ ప్రవేశ పెట్టాక పూర్తి స్థాయి రాష్ట్ర బడ్జెట్ ను చేపడతామని కూడా చెప్పారు. జనాభా ప్రాతిపదికన సంపదను వనరులను పంపిణీ చేస్తామని విక్రమార్క తెలిపారు.

ఎమ్ ఎస్ ఎల్

మెడికల్ ఎడ్యుకేషన్

వైద్య విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని,  వైద్య విద్యలో తెలంగాణను గమ్యంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. దంత కళాశాలలు,  వైద్య కళాశాల డీన్స్,  ప్రిన్సిపాల్స్ తో పాటు  వైద్య కళాశాల యాజమాన్యం తో ఈరోజు ఆయన హైదరాబాద్ లో సమావేశమయ్యారు. రాష్ట్రంలో వైద్య విద్యను మెరుగు పర్చేందుకు టాస్క్ ఫోర్స్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని  రాజనర్సింహ తెలిపారు.

ఎం ఎస్ ఎల్

బండి సంజయ్

కేంద్ర మంత్రి పదవి తనను వరించడానికి ప్రధాన కారణం కరీంనగర్ ప్రజలతో పాటు కార్యకర్త లేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర హోంశాఖ

సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి కరీంనగర్ జిల్లా కు వచ్చిన బండి సంజయ్ కు బిజెపి కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ ల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియా తో మాట్లాడుతూ తన మంత్రి పదవి పార్టీ కార్యకర్తలకే అంకితం అని, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని సంజయ్ అన్నారు. కేంద్ర మంత్రి పదవి అధికారం కోసమో, పదవులు అనుభవించడానికి కాదు అని .. దేశ రక్షణ, ధర్మ రక్షణ, సమాజ సంఘటితం కోసం అని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తానని కూడా బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు .

PTC

ప్రి బడ్జెట్

2024 -25 సాధారణ బడ్జెట్ కు ముందస్తుగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు ఢిల్లీలో ప్రముఖ ఆర్థిక వేత్తలతో మొదటి దఫా చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్థిక శాఖ కార్యదర్శి , ఆర్థిక వ్యవహారాలు, రెవెన్యూ, ఆర్థిక సేవలు, కార్పొరేట్ వ్యవహారాల శాఖల కార్యదర్శులు, ముఖ్య ఆర్థిక సలహాదారు మొదలైన వారు హాజరయ్యారు.

ఎన్ ఎస్ డి

రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఆయన అణగారిన వర్గాలకు అండగా నిలుస్తారని, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి కొనియాడారు. రేపటి భారత

దేశ ఆకాంక్షలను నెరవేర్చే ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి ట్వీట్ చేసారు.

ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రాల్లోని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ నేతృత్వంలో జిల్లా పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ వ్యక్తిత్వాన్ని కొనియాడారు. అనంతరం కెరమెరి జైనూర్, సిర్పూర్, లింగాపూర్ మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పి.టి.సి ఆసిఫాబాద్

సికిల్ సెల్

సికిల్ సెల్ వ్యాధి నుంచి తలెత్తే సవాళ్ళను ఎదుర్కొనేందుకు సాంకేతిక పరిజ్ఞాన శక్తిని ప్రభుత్వం ఉపయోగిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవ సందర్భంగా నరేంద్రమోదీ సామాజిక మాధ్యమంలో ఒక సందేశమిస్తూ .. ఈ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. గత సంవత్సరం ప్రభుత్వం జాతీయ సికిల్ సెల్ అనేమియా నిర్మూలన మిషన్ ను ప్రారంభించిందన్నారు.

ఎన్ ఎస్ డి

జోయల్ ఓరమ్ – సికిల్ సెల్

సికిల్ సెల్ వ్యాధి కేవలం ఆదీవాసీ ప్రజలకు సోకుతుందన్న అపోహ అతిపెద్ద దురభిప్రాయమని కేంద్ర గిరిజన శాఖ మంత్రి జోయల్ ఓరమ్ అన్నారు. కొత్త ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో ఈరోజు జాతీయ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఈ వ్యాధి ఎవరికైనా సోకుతుందని, కనుక అప్రమత్తంగా వుండాలని సూచించారు. పంచాయతీలు, అంగన్ వాడీ స్థాయిలో ఈ వ్యాధిని అరికట్టే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కూడా జోయల్ ఓరమ్ తెలిపారు.

ఎన్ ఎస్ డి

ములుగు జిల్లా

సమాజం నుండి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలించాలని  రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఈ రోజు  ములుగు జిల్లా ఆస్పత్రిలో  ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం  జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో  ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షల కార్యక్రమం నిర్వహించారు.సికిల్ సెల్ వ్యాధి పై డాక్టర్లు మంత్రి ఆశా వర్కర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు..

పి.టి.సి ములుగు

టి జుడా

రాష్ట్రంలో ఈ నెల 24వ తేదీన సమ్మె చేయడానికి తెలంగాణ జూనియర్ డాక్టర్ల యూనియన్ (టి జుడా) పిలుపునిచ్చారు. తమ డిమాండ్లను ఇంతవరకు నెరవేర్చనందుకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు. ఈ మేరకు వారు డిఎమ్ఇ, డాక్టర్ వాణికి అధికారక సమ్మె నోటీసు ఇచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ డాక్టర్లు, హౌస్ సర్జన్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, సీనియర్ రెసిడెంట్లకు సకాలంలో స్టైఫండ్స్ పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు. సూపర్ స్పెషాలిటీ పూర్తి చేసిన డాక్టర్లను ఒప్పంద ప్రాతిపదికపై అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా నియామకం చేసి లక్షా పాతికవేలు వేతనం ఇవ్వాలని, ఉభయ తెలుగు రాష్ట్రాలకు నిష్పక్షపాత ప్రవేశ విధానం ఉండాలని 15 శాతం రిజర్వేషను రద్దు చేయాలని కూడా జుడాలు డిమాండ్ చేస్తున్నారు.

పిఎన్

డిస్మిస్

కాళేశ్వరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ భవానీ సేన్ గౌర్ ను ప్రభుత్వం డిస్మిస్ చేసింది. ఈ మేరకు ఒక ఉత్తర్వు జారీ చేసారు. మహిళా కానిస్టేబుల్ ని సర్వీస్ రివాల్వర్ తో బెదిరించి అత్యాచారానికి పాల్పడిన సంఘటనలో పోలీసులు భవానీ సేన్ ను అరెస్ట్ చేసారు. మహిళా కానిస్టేబుల్ ఉన్నతాధికారులకు ఈ విషయం తెలియజేయడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది.

పిటిసి

Yoga-ఛార్మినార్:

పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తెలంగాణా యోగాధ్యయన పరిషద్ ఈ

రోజు చార్మినార్ వద్ద యోగా వాక్ నిర్వహించింది. GHMC పరిధిలోని పలువురు విద్యార్థులు ఈ వాక్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు ఆయుష్ కళాశాల విద్యార్థులు, బోధనా సిబ్బందీ, వైద్యులు వాక్ లో పాల్గొన్నారు. విద్యార్థులు పలు యోగా రీతులను, ఆసనాలనూ ప్రదర్శించారు. యోగా ప్రాధాన్యతపై ప్రముఖులు ప్రసంగించారు.

ఎం ఎస్ ఎల్

భద్రాద్రి కొత్తగూడెం

గోదావరి పరివాహకంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈరోజు పర్యటించారు. పట్టణంలోని కరకట్ట ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన.. వరదల సమయంలో బ్యాక్ వాటర్ నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరదలు ఏ సమయంలో వచ్చినా అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ అధికారులకు కలెక్టర్ చెప్పారు. అనంతరం చర్ల మండలంలోని దండుపేట గ్రామాన్ని సందర్శించి గోదావరికి వరదలు వస్తే తీసుకోవలసిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. కలివేరు వరద బాధితులకు అందుతున్న పునరావాస సౌకర్యాల గురించి కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

పి.టి.సి

టిజిఎస్ఆర్టీసి

కరీంనగర్ బస్ స్టేషన్ లో జన్మించిన శిశువుకు జీవితకాలం ఆర్టీసి బస్సులో ఉచితంగా ప్రయాణించే పాస్ అందిస్తామని టిజిఆర్టీసి ప్రకటించింది. ఆర్టీసి బస్సుల్లో , బస్ స్టేషన్లలో

జన్మించే పిల్లలకు జీవితకాలం ఉచిత బస్సు ప్రయాణ పాసులు అందించే పాత విధానానికి కొనసాగింపే ఈ నిర్ణయం. కాగా.. గర్భిణీకి మానవతా దృక్పధంతో ఆర్టీసిసిబ్బందిని సంస్థ యాజమాన్యం అభినందించింది. వారిని సంస్థ ఎండీ విసి సజ్జనార్, ఉన్నతాధికారులు సత్కరించారు.

వెదర్

రాష్ట్ర వ్యాప్తంగా రానున్న ఐదు రోజుల్లో పలు జిల్లాల్లో అక్కడక్కడా ఉరములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది. మరో వారంరోజుల పాటు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు సాధారణంగానే ఉన్నట్లు వాతావరణ శాఖ తెలియజేసింది. గడిచిన 24 గంటల్లో మహబూబాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయని నివేదిక తెలిపింది.

పిన్

మెదక్ - బడిబాట

మెదక్ జిల్లా కొల్చారంలో జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో గందరగోళం నెలకొంది. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్న సభలో స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ బడిబాట కార్యక్రమం సందర్భంగా ప్రోటోకాల్ పాటించడం లేదని బిఆర్ఎస్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సభలో బిఆర్ఎస్ కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. గతంలో సైతం ప్రోటోకాల్ పాటించడం లేదని బిఆర్ఎస్ నేతలు స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అధికారులు సైతం అధికార పార్టీకి అండగా ఉన్నారని ప్రోటో కాల్ పాటించకపోగా చట్టాలను తొక్కిపెడుతున్నారని నిరసన వ్యక్తం చేశారు.

పి.టి.సి

రైట్స్

పౌర హక్కుల జాతీయ ప్రజా ఉద్యమ కూటమి కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక లేఖ రాసారు. గత పదేళ్లలో నిర్మించిన పోలీస్ నిఘా మౌలిక సదుపాయాలను సమీక్షించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణలో రాజ్యాంగ, మానవ హక్కుల, వాక్ స్వాతంత్ర హక్కు ఉల్లంఘనలు అరికట్టేందుకు , సమగ్రంగా పోలీస్ సంస్కరణలు తీసుకురావాలని ఆ లేఖలో వారు కోరారు.ప్రముఖ పౌర హక్కుల కార్యకర్తలతో పాటు 25 మంది ఆ లేఖపై సంతకాలు చేశారు. పోలీస్ నిఘాలో ముఖ్యంగా ముఖ్యమంత్రే ఉన్నారని ఆ లేఖలో పేర్కొన్నారు.

పిఎస్

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 19th JUNE, 2024**

**SDP : HR**

**PAGE NO: 01**

**REVANTH:** Chief Minister Revanth Reddy extended his birthday greetings to Congress leader Rahul Gandhi today. In a tweet, Chief Minister said Rahul Gandh' persona is to fight against all odds and stands by the underprivileged. He is sagacious and the only leader to fulfill India's aspirations for tomorrow, Chief Minister tweeted. X 5

**WEATHER:** Thunderstorms with rain accompanied by lightning and gusty winds are likely to occur at isolated places in many districts of Telangana during the next five days. The Meteorological Centre said today in its daily weather report that